


2లో

## ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎరిక్షన్ బాబు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఆగష్టు : 03 శనివారం సంపుటి : 28 సంచిక : 185

### మహిళా- శిశు సంక్షేమ శాఖపై

# సీఎం చంద్రబాబు సమీక్ష

- ఏడాదిలో ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని అధికారులకు సూచన



అగ్ని న్యూస్,అమరావతి: పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పని చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమశాఖపై శుక్రవారం సీఎం సమీక్ష చేశారు.మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు.అంగన్వాడీ కేంద్రాలు,మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు,మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు,బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం,గోరు ముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని...అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48,770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు.ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలు పెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయని, 2లో

# పాపం మాగుంట...

- ఫ్లెక్సీ లో ఫోటో మాయం
- టీడీపీ లోను మాగుంట కు చేదు అనుభవం




(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి టిడిపి లోనూ చేదు అనుభవం ఎదురవుతుందా? దోర్నాల లో తాజాగా జరిగిన వ్యవహారం గమనిస్తే అవుననే అనిపిస్తుంది. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గురువారం జిల్లాలోని దోర్నాలకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి శ్రేణులు అట్టహాసంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాయి.ఒక్క ఫ్లెక్సీలో కూడా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఫోటో లేకపోవడం రాజకీయంగా తీవ్ర దుమారానికి కారణమైంది.ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, గత ప్రభుత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి దూరమయ్యారు. చివరకు జగన్, మాగుంట ముఖం చూసేందుకు కూడా ఇష్టపడని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో విధిలేక టిడిపిలో చేరి అనూహ్యంగా మంచి విజయాన్ని మాగుంట కైవసం చేసుకున్నారు.దోర్నాల లో నిర్వహించిన కార్యక్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాళ్ళు,పనిగట్టుకుని ఎంపీ మాగుంట ఫోటో వేయకపోవడం వెనుక, నియోజకవర్గ ఇన్చార్జి గూడూరిఎరిక్షన్ బాబు పాత్ర ఉందని పార్టీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. ఫ్లెక్సీ లలో ఫోటో లేకపోవడం గురించి ఒకరిద్దరు పార్టీ నాయకులు, ఎంపీ మాగుంట వద్ద ప్రస్తావించగా,ఆయన వేచి చూద్దాం అని అన్నారు అని సమాచారం. మరి ఈ ఫ్లెక్సీల గోల ఎంతవరకు పోతుందో వేచి చూడాల్సిందే.

# మా కార్యకర్తలపై దాడులను అరికట్టండి


- జిల్లా ఎస్పీ దామోదర్ ను కలసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్,ఒంగోలు : జిల్లా ఎస్పీ దామోదర్ ను శుక్రవారం యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గ వైసీపీ నాయకులతో కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకర్గం లోని పెద్దారవీడు మండలం మద్దలకట్ట పంచాయతీ చాట్లమడ గ్రామంలో వైసీపీ కార్యకర్తలైన జడ్డ రమేష్,నరేష్ లపై టీడీపీ నాయకులు దాడి చేసి 2లో

## ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం : నియోజకవర్గంలోని జల్ జీవన్ మిషన్ పథకం కింద నూతన పైప్ లైన్ల నిర్మాణం కొరకు, గతంలో నిర్మించిన పైప్ లైన్పునరుద్ధీకరణ కొరకు ముఖ్యంగా నియోజకవర్గంలోని శాశ్వత తాగునీటి సాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో క్యాంపు కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ షేక్ మర్దన్ వలి, ఈఈ కే మురలీధర్ రావు, డీఈ డి నవ కిషోర్ , ఆర్డబ్ల్యుఎస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళా - శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**మొదటి పేజి తరువాయి**

మరో 2,800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీ ల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్ల లో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని...వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యాం వద్ద వ్యక్తి గల్లంతు....!!



అగ్ని న్యూస్, శ్రీశైలం : డ్యాం వద్ద శుక్రవారం నల్లగొండ జిల్లా చిట్యాల మండల వెంకటాపురం గ్రామానికి చెందిన చొప్పరి యాదయ్య గల్లంతయ్యారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం కోసం తోటి స్నేహితులతో వెళ్లారు.డ్యామ్ వద్ద స్నానానికి వెళ్లి కొట్టుకుపోయినట్టు స్థానికులు తెలిపారు.

# మా కార్యకర్తలపై దాడులను అరికట్టండి

**మొదటి పేజి తరువాయి**

తీవ్రంగా గాయపరిచారని, వారు ప్రస్తుతం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారని ఈ ఘటనపై విచారణ చేసి దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ దామోదర్ కు పిర్యాదు చేశారు.ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ నాయకులు ముసలారెడ్డి తదితరులు ఉన్నారు.

## హాస్టల్ లో అరుదైన జీవి... వామ్మో దాని ధర కోటి రూపాయలా !



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యార్థినీల హాస్టల్ ఆవరణలో వింత జీవి కనిపించింది. దీనితో విద్యార్థినీలు హడలిపోయారు. కాలేజికి వెళ్ళేందుకు సిద్దమై హాస్టల్ నుంచి బయటకు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థినిలకు హాస్టల్ ఆవరణలో ఒంటినిండా పొలుసులతో భయం గొలిపే విధంగా ఉన్న జంతువు కనిపించింది. ఇటుజనావాసాలకు, అటు అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న తమ హాస్టల్‌లో అప్పుడప్పుడు చిన్నచిన్న పెంపుడు జంతువులు రావడం సహజమే అయినా ఈ జంతువు మాత్రం చిన్నసైజు డైనోసార్‌లా ఉండటంతో విద్యార్థినులు దాన్ని చూసి భయంతో పరుగులు పెట్టారు హాస్టల్ ఆవరణలో కలియ తిరుగుతూ పురుగులను, చీమలను పట్టుకుని తింటున్న ఆ జీవి అరుదైన జాతికి చెందిన అలుగుగా కొందరు గుర్తించారు. వెంటనే ఈ సమాచారాన్ని హాస్టల్ సిబ్బందికి చేరవేశారు.

### ఎలా పట్టుకున్నారంటే ?

మార్కాపురం మండలం దరిమడుగు గ్రామ సమీపంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలోని లేడీస్ హాస్టల్‌లో అరుదైన జంతుజాతికి చెందిన అలుగు ప్రత్యక్షమైంది. అలుగు జంతువు హాస్టల్ ఆవరణలో తిరుగుతుండటంతో విద్యార్థినిలు భయాందోళనలకు గురయ్యారు. ఒంటి నిండా పొలుసులతో బోన్‌సాయ్ డైనోసార్‌లాగా ఉన్న అలుగు జంతువును చూసి విద్యార్థినిలు తొలుత ఆందోళన చెందారు అయితే అలుగు హానికర జంతువు కాదని తెలుసుకుని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే హాస్టల్ వాచ్మెన్, సిబ్బంది అలుగును పట్టుకుని ఓ ఖాళీ డ్రమ్ములో ఉంచారు. దానికి కూరగాయలను ఆహారంగా ఉంచారుకాలేజీ యాజమాన్యానికి సమాచారాన్ని అందచేశారు అలుగు జంతువును పరిశీలించిన కాలేజి యాజమాన్యం మార్కాపురం ఫారెస్ట్ ఆఫీస్ సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది కాలేజిలో పట్టుకున్న అలుగును స్వాధీనం చేసుకున్నారు ఈ అలుగును దోర్నాల ఫారెస్ట్ లో వదులుతామని కాలేజీ యాజమాన్యానికి తెలిపారు ఫారెస్ట్ అధికారులు.

### ఒక్కో అలుగు కోటి రూపాయలు పలుకుతుంది

ప్రపంచంలో ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతున్న జంతువుల్లో అలుగు ప్రధమ స్థానంలో ఉంది%ెూ% సాధు జంతవుగా ఉన్న అలుగును పట్టుకోవడం సులువు కావడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి ఎక్కువగా డిమాండ్ ఉంది దీంతో అలుగును అక్రమ రవాణా చేసేందుకు స్మగ్లర్లు ఎక్కువగా విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు ఒక్కో అలుగు 80 లక్షల వరకు ధర పలుకుతుందట కొన్ని సందర్భాల్లో కోటి రూపాయలకు పైగా దీని ధర ఉంటుందట ప్రధానంగా చైనా, వియత్నాంలలో దీని మాంసానికి డిమాండ్ ఎక్కువ అలాగే విదేశాల్లో ఔషధ ప్రయోజనాల కోసం ఈ అలుగును వినియోగిస్తారు ఎంతో ధృడంగా ఉండే దీని ఒంటిపై ఉన్న పొలుసులతో వివిధ రకాల ఆభరణాలు, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, వాలెట్లు తయారు చేస్తారు చీమలు, చెదపురుగులను తింటూ అలుగు తన మనుగడ సాగిస్తుంది ఇతరజంతువులకు కానీ, మనుషులకు కానీ ఎలాంటి హానీ చేయదు ఎవరైనా తనను పట్టుకోవడానికి ప్రయత్నిస్తే ముడుచుకుపోతుంది దీంతో దీన్ని ఈజీగా పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్నారు ఈ జంతువుకు భయం కూడా ఎక్కువే వీటిని విక్రయించేందుకు స్మగ్లర్లు సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ కూడా ఉపయోగిస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రక్షిత మంచి నీటికి క్లోరినేషన్ తప్పని సరిగా చేయాలి



**- సర్పంచ్ తాటిపర్తి వనజ**

అగ్ని న్యూస్,సింగరాయకొండ : మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో లో విజృంభించే విషజ్వరాలు,దగ్గు మొదలగు సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ పంచాయితీ లో ఇంటింటికీ  పంపిణీ చేసే  నీటిని తప్పనిసరిగా క్లోరినేషన్ చెయ్యాలని సర్పంచ్ తాటి పర్తి వనజ  సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె గ్రామ పంచాయతీ పంపు హౌస్ ను సందర్శించారు. సర్పంచ్ వనజ ఇంటింటికీ సురక్షిత మంచినీటి పంపిణీ లో ఎంత మోతాదులో క్లోరినేషన్ చేస్తున్నారు, ఏవిధమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది సుధాకర్,కోటి రెడ్డి ,బిల్ కలెక్టర్ రామయ్య , ప్రణయ్, గ్రామ  పంచాయితీ  సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్ళు మూసుకుంటాం కట్టుకోండి



అగ్ని న్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ నగర పంచాయతీలో ప్రధాన రోడ్లలో నిర్మిస్తున్న భారీ కట్టడాలకు అనుమతులు ఒక రకంగా నిర్మాణాలు మరొక రకంగా నిర్మిస్తున్నప్పటికీ, ప్రధాన వీధులలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతూ ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అక్రమ కట్టడాలు అనధికారిక కట్టడాలపై దృష్టిసారించి టౌన్ ప్లానింగ్ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తిరుమలయ్యకు నివాళులు అర్పించిన తెదేపా నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లె గ్రామంలో బండా తిరుమలయ్య మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, స్థానిక నాయకులు పాముల వెంకట రమణ తదితరులు నివాళులు అర్పించారు.



## మార్కాపురంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి

**- జనం ఆకాంక్ష**

అగ్ని న్యూస్,మార్కాపురం: లక్ష మంది జనాభా కలిగి డివిజన్  కేంద్రంగా, ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీ కేంద్రంగా, ఉన్న మార్కాపురం ప్రజల అవసరాల మేరకు రైతు బజార్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎప్పుడో 20 ఏళ్ల  కిందట ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ ప్రస్తుత జనాభా  కు తగ్గట్టు విశాలంగా లేదని , మున్సిపాలిటీ  ఆధీనంలో కొనసాగుతున్న ఈ మార్కెట్ లో దళారుల బెడద తో పాటు అధిక ధరలు ఉండడంతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయని జనం వాపోతున్నారు. కూరగాయల  ధరలను నియంత్రించాలంటే రైతు బజార్ అవసరం ఎంతైనా ఉందని, తక్షణమే ప్రజలకు అనువైన అందుబాటులో ఉన్న స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## మురుగు నీరు పోక అల్లాడుతున్నాం -  కాపాడండి





**- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను కోరిన ప్రజలు**

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మండలంలోని వివిధ గ్రామాలలో మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో బజార్లలో ఎక్కడపడితే అక్కడ మురుగునీటి నిల్వలు దర్శనమిస్తున్నాయి. ఈ మురుగు నీటి నిల్వలు ఉండటం వలన వీటిపై దోమలు ఆవాసాలుగా చేసుకొని ప్రజలపై దాడి చేసే ప్రమాదం ఉన్నందున పంచాయితీ అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం మొదలవడంతో అరకొర పడే వర్షాలతో వచ్చిన వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గము లేక ఎక్కడికక్కడ నిలువ ఉండటంతో దోమలు ప్రబలి అంటువ్యాధులను ప్రభులే ప్రమాదం ఉంది గనుక వెంటనే పాగింగ్ చర్యలు చేపట్టి ప్రజారోగ్యాలను కాపాడాలని గ్రామాల ప్రజలు అధికారులను కోరుచున్నారు.అదేవిధంగా ఎక్కడైతే మురికి నీరు నిలువలు ఉన్నాయో అక్కడ సైడ్ కాలువలు సక్రమంగా పారే లాగున చర్యలు చేపట్టాలని అలా చేపట్టని ఎడల ప్రజారోగ్యం దెబ్బ తినే పరిస్థితి దాపురిస్తుందని ప్రజలు తమ ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మార్కాపురం సబ్ కలెక్టర్ దోర్నాలలో పర్యటించి వివిధ బజార్లలో ఉన్నటువంటి  వాస్తవ పరిస్థితులను చూడటం జరిగింది. వీటిని గమనించిన సబ్ కలెక్టర్ వెంటనే స్థానిక పంచాయతీ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించడం జరిగింది. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమవడంతో దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నాయి కనుక వీటి వలన జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది కనుక ప్రజలు తగు జాగ్రత్తలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్యులు సైతం ప్రజలను కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

RK అగ్ని న్యూస్ The Power Of Truth

03 శనివారం , ఆగష్టు 2024

## సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలను సిద్ధం చేసిన జనసేన



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండల కేంద్రము రాచర్ల గవర్నమెంట్ ప్రభుత్వ కార్యాలయాలను నందు జనసేన ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ల చిత్రపటాలను అందజేయుటకు సిద్ధం చేశారు. అమావాస్య ముగిసిన తర్వాత సోమవారం ప్రభుత్వ కార్యాలయంలో ఈ చిత్రపటాలను అందజేస్తామని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ సీఎం, డిప్యూటీ సీఎం కలిసి సంక్షేమానికి అభివృద్ధిపై దృష్టి పెట్టి ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు,తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, లంకా జనార్ధన్, హనుమంతుల బాల కోటేశ్వరరావు, షేక్ సలీం దేశ బోయిన అశోక్, గురు శేఖర్, షేక్ నయాబ్ రసూల్, కిరణ్, వేశపోగు చిన్న, జయరాం కృష్ణ ఆచారి, ఉలాపు హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రహదారి సొగసు చూడ తరమా!



– పట్టించుకోని అధికారులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని గిద్దలూరు అర్బన్ కాలనీ పవర్ సబ్ స్టేషన్ రోడ్, కాలనీ లోపల కొన్ని రోడ్లు పూర్తిగా నీళ్లమయమై ఉన్నాయి. ప్రజలు నడవడానికి, చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉందని మోటర్ సైకిల్స్ పై నడవడం ఈ రోడ్లలో చాలా కష్టముగా ఉందని తెలిపారు. మోటర్ సైకిల్స్ అయితే ఇండ్లకు దూరంగా బురద లేని దగ్గర రాత్రిపూట పెట్టు కోవలసి వస్తోందని కావున అర్బన్ కాలనీ వాసుల మొర విని ఆలకించి కాలనీకి సిమెంట్ రోడ్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.

## డివిజనల్ పంచాయతీ అధికారి భాగ్యవతి ని అభినందించిన ఉద్యోగులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం డివిజనల్ పంచాయతీ అధికారిగా వై భాగ్యవతిబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మార్కాపురం మండలం ఈవోపీఆర్డీ యం వి రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ రెడ్డి, దిలీప్ రెడ్డి, విజయలక్ష్మి, సుధాకర్ రెడ్డి, శారద లు కలిసి అభినందనలు తెలిపారు.



## హైదారాబాద్ వెళ్లి పెన్షన్ పంపిణీ

అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ పథకంలో భాగంగా నికరంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు హైదరాబాదు లో ఉండడంతో సచివాలయం ఉద్యోగి గ్రామ వ్యవసాయ సహాయకులు జక్కి గణేష్ సాగర్ హైదరాబాద్ కు వెళ్లి పెన్షన్ ను అందించారు.




## తల్లిపాల తోనే బిడ్డకు ఆరోగ్యం

– సిడిపిఓ సుశీల

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం ఎస్ సి కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం ప్రాజెక్ట్ సిడిపిఓ పి సుశీలదేవి పాల్గొని తల్లులకు గర్భవతులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల విశిష్టత గురించి తెలియ జేశారు. నవమాసాలు మోసిన బిడ్డను కని పెంచటంలో తల్లి పాత్ర కీలకమైనదని, తల్లి పాలలో మహత్తరమైన శక్తి ఉందని తల్లిపాలు మొదటి టీకా అని పుట్టిన బిడ్డకు స్తన్యమివ్వటం చాలా అవసరం అని, తల్లిపాల గొప్పతనం పై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 1 నుండి ఆగస్టు 7 వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ క్రిష్ణవేణి,సిహెచ్ ఓ తులసి ప్రసాద్, ఏ యన్ యమ్ రాధా, నాగేశ్వరమ్మ, తర్లుపాడు అంగన్వాడీ టీచర్స్ లలిత, నాసరమ్మ, శివ, అచ్చుమ్మ, సత్యనారాయణమ్మ, ఆశా వర్కర్స్ నాగమణి, పుల్లమ్మ, రాజకుమారి, సుశీల తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా




అగ్ని న్యూస్,మార్కాపురం: ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని సెక్టార్ సూపర్వైజర్ పి. లలితా సలోమీ తెలిపారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రాయవరం ఎస్సీ, రాయవరం 1 అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు తల్లిపాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ లలితా సలోమి మాట్లాడుతూ ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు తప్పక పట్టించాలని, ఏడవ నెల నుండి అదనపు ఆహారం లిక్విడ్ రూపంలో తినిపించాలని సూచించారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించవచ్చని తెలిపారు. మహిళా పోలీస్ కే ఎలిషమ్మ హాజరై మాట్లాడుతూ చిన్న వయసు పెళ్లిళ్ల గురించి తల్లులకు వివరించారు. అన్ని సెంటర్లలో పిల్లలకు బరువులు ఎత్తులు చూసి తల్లులకు వారు వయసుకు, ఎత్తుకు తగ్గ బరువు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కే. ఎలిశమ్మ, ఏ విజయ కుమారి, అంగన్వాడి సహాయకులు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రత్తి పొలాలను పరిశీలించిన ఏ.డీ.ఏ బాలాజీ నాయక్



అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని జమ్మనపల్లి, కోలభీమునిపాడు గ్రామాలలోని ప్రస్తుతం సాగులో ఉన్న ప్రత్తి పొలాలను మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. పత్తి పైరులో పచ్చ దోమ, పెనుబంక లను గుర్తించడం జరిగింది. దాని నివారణకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా ఏసిటామిప్రిడ్ లేదా థైయోమిథాక్సమ్ 80 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి 10 రోజులకు మందులను మార్చుతూ పిచికారీ చేయాలని ఆయన రైతులకు వివరించారు. ప్రత్తిలో కలుపు, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. అక్కడక్కడా ప్రత్తి పంటలో పింకు పురుగులు కూడా ఆశిస్తున్నట్లు గమనించి, దాని నివారణకు క్లోరో పైరిపాస్ 250 మి.లీ ఎకరాకు వాడాలని ఆయన రైతులకు తెలిపారు.పత్తి పంట చుట్టూ జొన్న లేదా మొక్క జొన్న పంటలను 2-3 వరసలు నాటితే రసం పీల్చే పురుగులు ఆశించకుండా నివారించవచ్చుని, ఆముదపు మొక్కలు పొలంలో ఎకరాకు 10 మొక్కలు నాటితే పొగాకు లద్దే పురుగు నియంత్రిచు కోవచ్చున్నారు. కంది పంటను పత్తి పంటలో 5-6 వరసులకు ఒక వరుస అంతర పంటగా నాటినట్లయితే మిత్ర పురుగుల సంతతి పెంచవచ్చుని, అదనపు ఆదాయమూ లభిస్తుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, కొలభిమునిపాడు వేములకోట వ్యవసాయ సిబ్బంది సంధ్య, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.



# తల్లి పాలు అమృతం తో సమానం



అగ్ని న్యూస్, మార్కాపురం: పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు తాపించాలని, ఆ పాలు అమృతం తో సమానం అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3వ వార్డు లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులతో మాట్లాడుతూ ముర్రుపాలు మొదటి టీకా వంటిదని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# పంట నమోదు కార్యక్రమం పై అవగాహన



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండల తహసిల్దార్ కార్యాలయం నందు గ్రామ సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేలకు పంట నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఈ పంట అనేది జాయింట్ అజమాయిషీ గా వ్యవసాయ, రెవిన్యూ శాఖల కలయికతో చేయడం జరుగుతుందని దీనిలో గ్రామ వ్యవసాయ సహాయకులు వీఆర్వో, సర్వేయర్ పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. సర్వే నెంబర్ ను సర్వేయర్ గుర్తించగా వీఆర్వో రైతుని గుర్తించి తర్వాత వ్యవసాయకుడు పొలంలోని ఏ పంట అన్నది గుర్తించి మొబైల్ యాప్ నందు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పెద్దారవీడు మండలం నందు అన్ని గ్రామాలలో శుక్రవారం నుండి పంట నమోదు కార్యక్రమం మొదలైందని పంట వేసిన ప్రతి ఒక్క రైతు పొలం యందు విఆర్ఓ, వ్యవసాయ సహాయకులు,సర్వే అసిస్టెంట్ వచ్చి పంట నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఈ పంట ఉన్నది చాలా ముఖ్యమైన విషయం అని పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ వంటివి దీనిపైన ముఖ్యంగా ఆధారపడి ఉంటాయని తెలిపారు. రెవిన్యూ, వ్యవసాయ శాఖలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా అన్ని గ్రామాలలో సాగు చేస్తున్నటువంటి అన్ని పంటలను మొబైల్ యాప్ నందు కచ్చితంగా నమోదు చేయాలని అందరికీ సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని కౌలు కార్డులు కేవలం 23% పూర్తి చేశామని ఇంకా పూర్తి చేయాల్సినవి చాలా ఉన్నాయని మన మండలంలో మొత్తం 1023 టార్గెట్ ఇవ్వగా మనం కేవలం 235 మాత్రమే చేశామని ఈ విషయంలో వీఆర్వోలు శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని చెప్పారు. కౌలు రైతులకు కూడా పంట నమోదు కచ్చితంగా జరగాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. అనంతరం ఏ ఎ స్ ఓ మాట్లాడుతూ మన మండలంలోని కంది, పత్తి, జొన్న వంటి పంటల్లో పంటకోత ప్రయోగాల్లో చేయడానికి వచ్చాయని మీ గ్రామాల్లోని సర్వే నెంబరులు వచ్చిన అనంతరం మీకు తెలియజేసి వ్యవసాయ శాఖతో కలిసి చేస్తామని తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కే .బుజ్జి బాయి దేవరాజు గట్టు సేవ కేంద్రం నందు జరిగే పంట నమోదు లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం తాసిల్దార్ ఎస్ . దాసు,వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి, మండల సర్వేయర్ ఏఎస్ఓ రెవెన్యూ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# అసత్య ప్రచారాలు చేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి





- ఎంపిటీసీ దొడ్డ రవి శంకర్ రెడ్డి

అగ్ని న్యూస్, పెద్దారవీడు:మొన్న గుర్రపుశాల, నేడు చాట్లమడ ప్రతి ఘటనలో అబద్దాలే నిదర్శనం – గుర్రపుశాల రోడ్డు ప్రమాదం, చాట్లమడ కాంగ్రెస్ కార్యకర్త చేసిన పనిని టీడీపీ మీద అసత్య ప్రచారం చేస్తున్నారని, రేపటి రోజు కుక్క కరిచినా, తేలు కుట్టినా, ప్రమాదవుశాత్తు జారి పడి హాస్పిటల్ లో చేరితే దానికి కారణం కూడా తెలుగుదేశం పార్టీ నే అని తాటిపర్తి చంద్రశేఖర్ చెప్తారేమో అని మద్దెల కట్ట ఎంపీటీసీ దొడ్డ రవిశంకర్ రెడ్డి ఎద్దేవ చేశారు. చాట్లమడ గ్రామంలో జరిగిన ఘటనకు టీడీపీకి ఎటువంటి సంబంధం లేదని సాక్ష్యాలతో ఋజువు అయిందని, కాంగ్రెస్ కార్యకర్త చేసిన దాడి టీడీపీ వారు చేసినట్లు ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. పెద్దారవీడు మండలం మద్దలకట్ట పంచాయతీ చాట్లమడ గ్రామంలో మొన్న రాత్రి కాంగ్రెస్ కార్యకర్త జడ్డా యోహాన్ అనే వ్యక్తికి వైసీపీ వార్డు మెంబర్ జడ్డా రమేష్, కార్యకర్త నరేష్ కి మధ్య ఉన్న వ్యక్తిగత గొడవలతో ఒకరినొకరు దాడి చేసుకున్నారు. అయితే ఈ దాడిలో వైసీపీ కార్యకర్తలు గాయపడ్డారు. దాడిచేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కి చెందిన జడ్డా యోహాన్ కాగా నిన్న పరామర్శ చేసిన తాటిపర్తి చంద్రశేఖర్ టీడీపీ కార్యకర్తలుదాడిచేసినట్లు అపోహలు, అబద్దాలు సృష్టించి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు... దీనిని తెలుగుదేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మొన్న గుర్రపుశాలలో బుక్కె నారాయణ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం ఆ గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలుసు కానీ తాటిపర్తి చంద్రశేఖర్ దానిని రాజకీయం చేసి టీడీపీ వారే దాడిచేసినట్లు నమ్మబలికారు కానీ అది సాధ్యపడలేదు . ఇప్పుడు చాట్లమడలో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాడి చేస్తే టీడీపీ వారు చేసినట్లు అబద్దాలు ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎక్కడ శవం కనపడితే అక్కడికి వెళ్లి టీడీపీ హత్యా రాజకీయాలు అని ఎలా అయితే అబద్దాలు మాట్లాడుతున్నారో, అదే స్క్రిప్ట్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం యర్రగొండపాలెం నియోజక వర్గంలో తాటిపర్తి చంద్రశేఖర్ గాయపడ్డ వైసీపీ కార్యకర్తను పరామర్శ పేరుతో టీడీపీ కి అంటగడుతున్నారన్నారు.తాటిపర్తి చంద్రశేఖర్ ఇప్పటికైనా అబద్ధపు రాజకీయాలు మానుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు హితవు పలుకుతున్నారు.

# కార్తికేయ ఏజెన్సీ పై చర్యలు తీసుకోండి



- బీజేపీ నాయకులు వెంకటేశ్వర్లు

అగ్ని న్యూస్, శ్రీశైలం: శ్రీశైల దేవస్థానంలో క్యూలైన్ల వద్ద వీధిలో ఉన్న సెక్యూరిటీ ఉద్యోగి మద్యం సేవించి భక్తులతో అమర్యాదగా ప్రవర్తించిన ఘటనలో ఉద్యోగి సంబంధించిన కార్తికేయ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో ఇష్టారిగా టెండర్లు వేసి భక్తుల సొమ్మును దోచుకున్నారని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పెట్రోల్ బంక్ లో తప్పు చేసిన ఉద్యోగి కి సంబంధించిన శ్రీశైలేశ్వర ఏజెన్సీ పై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ లపై చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు భరత్ తదితరులు శుక్రవారం ఈఓ పెద్దిరాజు ను కలిసి వినతిపత్రం అందజేశారు.